ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ 27-01-2026 సమయం 19.05 గంటలు

ముఖ్యాంశాలు

1. భారత యూరోపియన్ యూనియన్ మధ్య స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం భారత్, EU సంబంధాల మధ్య ఒక కీలకమైన మైలురాయి అని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు.
2. యూనివర్సిటీ గ్రాంట్స్ కమీషన్ ప్రవేశపెట్టిన కొత్త మార్గదర్శక సూత్రాలు క్యాంపస్ లలో కుల వివక్ష నివారణకు తోడ్పడతాయని కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన స్పష్టం చేశారు.
3. పౌర విమానయాన ప్రదర్శన వింగ్స్ ఇండియా 2026 రేపు హైదరాబాద్ లో ప్రారంభమవుతుంది.
4. అండర్-19 క్రికెట్ వరల్డ్ పోటీలో ఈ రోజు బులవాయోలో జరుగుతున్న మ్యాచ్ లో భారత్ జింబాబ్వేకి 353 పరుగుల విజయలక్ష్యాన్ని నిర్దేశించింది.

---------------------

**REV PM MODI – FTA**

భారత్–యూరోపియన్ యూనియన్ స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం (FTA) ముగింపుకు రావడం భారత్–ఈయూ సంబంధాలలో ఒక ముఖ్యమైన మైలురాయిగా నిలుస్తుందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఈరోజు అన్నారు. ఈ ఒప్పందం సాధ్యమయ్యేలా నిర్మాణాత్మక దృక్పథం, నిబద్ధతతో సహకరించిన యూరప్ దేశాల నాయకులందరికీ ఆయన సామాజిక మాధ్యమాల ద్వారా కృతజ్ఞతలు తెలిపారు.

ఈ ఒప్పందం ఆర్థిక సంబంధాలను మరింత బలపరుస్తుందని, ప్రజలకు కొత్త అవకాశాలను సృష్టిస్తుందని, సుసంపన్న భవిష్యత్తు కోసం భారత్–యూరప్ భాగస్వామ్యాన్ని మరింత

బలపరుస్తుందని మోదీ పేర్కొన్నారు. ప్రపంచంలో రెండో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థ నాలుగో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థల మధ్య కుదిరిన ఈ చారిత్రక ఒప్పందం అపూర్వమైన అవకాశాలను సృష్టిస్తుందని, వృద్ధి సహకారానికి కొత్త మార్గాలను తెరుస్తుందని ఆయన అన్నారు. ఈ ఒప్పందం మొత్తం ప్రపంచ సమాజానికి మేలు చేస్తుందని ఆయన చెప్పారు. ఈ ఒప్పందం కీలక రంగాల్లో నాణ్యమైన ఉద్యోగాలను సృష్టించడంలో సహాయపడుతుందని, యువత, వృత్తిపర నిపుణులు, విద్యార్థులు, పరిశోధకులకు మరింత మొబిలిటీ కల్పిస్తుందని, డిజిటల్ శకంలో సామర్థ్యాన్ని పూర్తిగా వినియోగించుకునే అవకాశాన్ని ఇస్తుందని చెప్పారు.

**NSD**

--------------------------

**INDUSTRY REAX- INDIA-EU FTA**

భారత్–యూరోపియన్ యూనియన్ స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాన్ని భారత పరిశ్రమ సంఘాలు స్వాగతించాయి. కాన్ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఇండస్ట్రీ (CII) ఈ ఒప్పందాన్ని ప్రశంసిస్తూ, ఇది భారత గ్లోబల్ వాణిజ్య వ్యూహంలో ఒక విజయంగా నిలుస్తుందని, రెండు పక్షాల మధ్య భాగస్వామ్యాన్ని గణనీయంగా విస్తృతం చేస్తుందని తెలిపింది. సీఐఐ డైరెక్టర్ జనరల్ చంద్రజిత్ బెనర్జీ ఒక ప్రకటనలో మాట్లాడుతూ, రెండు ప్రధాన ఆర్థిక వ్యవస్థలు ప్రజాస్వామ్య దేశాలైన భారత్, ఈయూ కలిసి ప్రపంచ జీడీపీలో దాదాపు 25 శాతం వాటాను కలిగి ఉన్నాయని చెప్పారు. ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ చాంబర్స్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ (FICCI) కూడా ఈ వ్యూహాత్మక ఒప్పందాన్ని ఖరారు చేసినందుకు ప్రభుత్వాన్ని అభినందించింది. యూరోపియన్ యూనియన్, ఇటీవలి ఎఫ్‌టీఏ ఒప్పందాల్లో భారతదేశం చేరుకున్న అతిపెద్ద అధిక అవకాశాలు గల మార్కెట్‌గా నిలుస్తుందని, దీని ద్వారా ఆర్థిక సహకారానికి కొత్త మార్గాలు తెరుచుకుంటాయని ఫిక్కీ అధ్యక్షుడు అనంత్ గోయెంకా ఒక ప్రకటనలో చెప్పారు.

**NSD**

--------------------------

**PRADHAN- UGC REGULATION**

విశ్వ విద్యాలయాలు, కళాశాల క్యాంపస్ లలో కుల వివక్షను ఎదుర్కొనేందుకు కొత్తగా జారీ చేసిన యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ (UGC) మార్గదర్శకాలను దుర్వినియోగం చేయబోమని ప్రభుత్వం హామీ ఇచ్చింది. కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ ఈరోజు మాట్లాడుతూ వివక్ష పేరుతో చట్టాన్ని ఎవరూ దుర్వినియోగం చేయకుండా చూడటం కేంద్ర ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వాలు యూజీసీ సంయుక్త బాధ్యత అని చెప్పారు. ఇది సుప్రీం కోర్టు పర్యవేక్షణలో ఉందని, రాజ్యాంగ పరిమితులలోనే అన్ని చర్యలు చేపడతామని మంత్రి స్పష్టం చేశారు. ఈ నెల 13వ తేదీన జారీ చేసిన నిబంధనల్లో, ఉన్నత విద్యాసంస్థలు కుల ఆధారిత వివక్షతో పాటు ఏ రూపంలోని వివక్షనైనా ఎదుర్కొనేందుకు సమాన అవకాశ కేంద్రాలు, ఈక్విటీ కమిటీలను, ఫిర్యాదు పరిష్కార వ్యవస్థలను 24 గంటల హెల్ప్‌లైన్‌లను ఏర్పాటు చేయాలని యూజీసీ ఈ మార్గదర్శక సూత్రాల్లో పేర్కొంది. ఈ చర్యలు విద్యార్థులకు మరింత సురక్షితమైన, సమగ్ర విద్యా వాతావరణాన్ని సృష్టించడమే కాకుండా, వివక్షకు వ్యతిరేకమైన వ్యవస్థను మరింత బలోపేతం చేయడానికి రూపొందించారు.

**NSD**

---------------------------

**ALL PARTY**

పార్లమెంట్ బడ్జెట్ సమావేశాల నేపథ్యంలో ప్రభుత్వం ఇవాళ అఖిల పక్ష సమావేశాన్ని నిర్వహించింది. ఈ సమావేశానికి కేంద్ర రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అధ్యక్షత వహించారు. రాజ్యసభలో ప్రభుత్వ నేత జేపీ నడ్డా, కేంద్ర పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు, పార్లమెంటరీ వ్యవహారాల సహాయ మంత్రులు అర్జున్ రామ్ మేఘ్వాల్ డా. ఎల్. మురుగన్ ఈ సమావేశానికి హాజరయ్యారు. కాంగ్రెస్ నేత జైరాం రమేశ్, ద్రవిడ మున్నేట్ర కజగం (డీఎంకే) నేత తిరుచ్చి శివ, తృణమూల్ కాంగ్రెస్ నేత సాగరికా ఘోష్, సమాజ్‌వాదీ పార్టీ ఎంపీ రామ్‌గోపాల్ యాదవ్ తదితరులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు రేపు ప్రారంభమై, ఒక విరామంతో ఏప్రిల్ 2వ తేదీ వరకు కొనసాగనున్నాయి. సమావేశం అనంతరం మీడియాతో మాట్లాడిన కేంద్ర పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు మాట్లాడుతూ, బడ్జెట్ సమావేశాల తొలి భాగంలో రాష్ట్రపతి

ప్రసంగానికి ధన్యవాద తీర్మానంపై చర్చ జరుగుతుందని, అనంతరం రెండు సభల్లో బడ్జెట్‌పై చర్చలు జరుగుతాయని తెలిపారు. పార్లమెంట్ సమావేశాలు సజావుగా సాగేందుకు అన్ని పార్టీల సహకారం అవసరమని ఆయన కోరారు.

**బైట్ – కిరణ్ రిజిజు**

**NSD**

---------------------------

## TELANGANA POLLS

తెలంగాణలో మున్సిపల్ ఎన్నికల నోటిఫికేషన్ విడుదలైంది. 7 మున్సిపల్ కార్పొరేషన్లు,, 116 మున్సిపాలిటీలకు సంబంధించి ఎన్నికల షెడ్యూల్‌ను రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని ఈ రోజు విడుదల చేశారు. జిల్లా కలెక్టర్లు, ఎస్పీలతో నిర్వహించిన సమీక్ష అనంతరం వెలువడిన ఈ నోటిఫికేషన్ తో రాష్ట్రవ్యాప్తంగా ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చింది. ఈ ఎన్నికల ద్వారా మొత్తం 52 లక్షల 43 వేల మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. షెడ్యూల్ ప్రకారం.. రేపటి నుంచి ఈ నెల 30వ తేదీ వరకు నామినేషన్లను స్వీకరిస్తారు. 31న నామినేషన్ల పరిశీలన, వచ్చే నెల 3న ఉపసంహారణకు గడువుగా నిర్ణయించారు. అదే రోజు అభ్యర్థుల తుది జాబితాను ప్రకటిస్తారు. వచ్చే నెల 11న పోలింగ్ నిర్వహించి, 13వ తేదీన ఓట్ల లెక్కింపు చేపట్టి ఫలితాలు వెల్లడిస్తారు. ఫిబ్రవరి 16న మున్సిపల్ ఛైర్మన్లు, మేయర్ల ఎన్నిక పరోక్ష పద్ధతిలో జరగనుంది. ప్రజాస్వామ్య పండుగలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని, ఓటు హక్కును తప్పనిసరిగా వినియోగించుకోవాలని ఎన్నికల కమిషనర్ ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.

**బైట్ ఎన్నికల కమిషనర్**

**NSD**

---------------------------------

## WINGS INDIA 2026

ఆసియాలోనే అతిపెద్ద పౌర విమానయాన కార్యక్రమమైన వింగ్స్ ఇండియా 2026 కార్యక్రమం రేపు హైదరాబాద్ లో ప్రారంభం కానుంది. ఫిక్కీ సహకారంతో పౌర విమానయాన శాఖ

ఆధ్వర్యంలో రేపటి నుంచి నాలుగు రోజుల పాటు హైదరాబాద్ బేగంపేట విమానాశ్రయంలో ఈ ప్రదర్శన జరగుతుంది. పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు రేపు ఈ ప్రదర్శనను ప్రారంభిస్తారు. ప్రారంబోత్సవ కార్యక్రమంలో రాష్ట్రఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, పౌర విమానయాన శాఖ సహాయ మంత్రి మురళీధర్ మోహోల్ తో పాటు పలువురు ప్రముఖులు పాల్గొంటారు.

**DESK**

---------------------

## Brahmaputra Boat capsize

అస్సామ్ లో, బ్రహ్మపుత్ర నదిలో  నాటుపడవ బోల్తా పడడంతో ఏడుగురు మరణించారు. మృతుల్లో ఎక్కువ గా మహిళలు, పిల్లలు ఉన్నారు. అస్సామ్ లోని బార్పేట  జిల్లా లో రహంపూర్, బర్థోల మధ్య ప్రయాణిస్తున్న ఈ పడవ ప్రమాదానికి గురైంది. SDRF, మత్స్యకారులు సహాయక చర్యలు కొనసాగిస్తున్నారు.

**NSD**

--------------------------

## U19 WORLD CUP 2026- TARGET

అండర్-19 క్రికెట్ వరల్డ్ కప్ పోటీలో ఈ రోజు బులవాయోలో జరుగుతున్న మ్యాచ్ లో భారత్ జింబాబ్వేకి 353 పరుగుల విజయలక్ష్యాన్ని నిర్దేశించింది. ముందుగా బ్యాటింగ్గ్ చేసిన భారత జట్టు 50 ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 352 పరుగులు చేసింది.

**NSD**

--------------------------

**GAURAV** **EP-I**

**27.01.2026**

**REV PM MODI - FTA**

**Prime Minister Narendra Modi today said conclusion of the India-EU Free Trade Agreement today marks a significant milestone in India - EU relations. In a social media post, Mr Modi thanked all the leaders of Europe over the years for their constructive spirit and commitment in making this possible. He noted that this agreement will deepen economic ties, create opportunities for people and strengthen the India-Europe partnership for a prosperous future.**

In a series of social media posts, Mr Modi said this landmark deal between the second largest and fourth largest economies of the world promises to create unprecedented opportunities and open new avenues of growth as well as cooperation. He added that this deal will benefit the entire global community. The Prime Minister said the agreement would help create quality jobs in key sectors, enable further mobility for the youth, professional talent, students and researchers and unlock the potential of the digital age. He said the trade deal will foster innovation and strengthen economic ties for mutual growth. Mr Modi highlighted that together, India and the EU are moving ahead with trust and ambition towards a prosperous as well as sustainable future. Prime Minister Modi said the FTA reflects the shared resolve to shape a stable, prosperous and future-ready economic relationship. Prime Minister Modi said today is a day that will be remembered forever, and marked indelibly in history. He added that this is a milestone in India-EU relations which will strengthen economic ties, create jobs for youth, opportunities for businesses, foster shared prosperity, and build stronger global supply chains.

**<><>Suparna/1715 hrs**

**GAURAV EP-I**
**27.01.2026**
**ALL PARTY MEETING**

Government today convened the all Party Meeting ahead of the Budget Session of Parliament at the Parliament House Annexe. Union Defence Minister Rajnath Singh chaired the meeting. Leader of the House in Rajya Sabha J P Nadda, Union Parliamentary Affairs Minister Kiren Rijiju, Ministers of State for Parliamentary Affairs Arjun Ram Meghwal and Dr L Murugan were present at the occasion. Congress leader Jairam Ramesh,

Dravida Munnetra Kazhagam Leader Tiruchi Shiva, Trinmool Congess leader Sagarika Ghose, Samajwadi Party MP Ramgopal Yadav attended the meeting among others. The budget Session of Parliament will begin tomorrow and will continue till the 2nd of April with one break. Speaking to the media after the meeting, Union Parliamentry Affairs Minister Kiren Rijiju said that the first part of the Budget Session will have motion of thanks on President's address, later discussion on Budget will be held in both the houses. Mr Rijiju requested all the parties to cooperate in running the session smoothly.

**Byte- Kiren Rijiju (NSD AIR)**

**<><>AKSHIT/AMAN/1524 HRS**

**GAURAV** **EP-1**
**27.01.2026**
**INDUSTRY REAX- INDIA-EU FTA**

Indian industry bodies have welcomed India-European Union free trade agreement. Confederation of Indian Industry (CII) has lauded the announcement and said that the agreement represents a strategic breakthrough in the country’s global trade engagement and significantly deepens the partnership between them. In a statement, Director General of CII Chandrajit Banerjee said that the partnership between two major economies and democracies account for nearly 25 percent of global GDP. He said, unprecedented preferential access secured for over 99 percent of Indian exports through the agreement is a game-changer for Indian industry.

Federation of Indian Chamber of Commerce and Industry, FICCI has congratulated the government for advancing this agreement of strategic scale and long-term significance. The body said, the European Union represents the most expansive and high-potential market covered under the country's recent FTA engagements, opening new avenues for deeper economic collaboration. In a statement, President of FICCI Anant Goenka saidthe FTA is poised to unlock substantial untapped trade and investment opportunities, enabling deeper market access, stronger value-chain integration,and enhanced export competitiveness across manufacturing and high-value sectors.

Further, the Federation of Indian Export Organisations, FIEO, has also applauded the historic announcement of the conclusion of the India-European Union Free Trade Agreement. The export body said that the

conclusion of the FTA marks a defining milestone in thecountry's global economic journey and stands as a testament to the Government's unwavering commitment to trade-led growth, economic reforms, and globalintegration. President of FIEO, S C Ralhan in a statement said the agreement reinforces India and the European Union as trusted and reliable partners committed to open markets, predictability, and inclusive growth. He expressed hope that the agreement will open unprecedented market access for Indian exporters across goods and services, particularly empowering labour-intensive sectors,MSMEs, women entrepreneurs, artisans, and youth.

**<><>RISHU/AMAN/1819 HRS**

**GAURAV:: RZ** **EP-II**

**27-01-2026**

**U19 WORLD CUP 2026- TARGET**

In the Men's Under-19 Cricket World Cup, chasing a target of 353 runs, Zimbabwe were ______ for _____ in _______ overs against India in the Super Six stage match at Queens Sports Club, Bulawayo, when the reports last came in. Put into bat first, India scored 352 for 8 in stipulated 50 overs.

**<><><> VIKAS/ NET/ 1715 HRS**

**GAURAV** **EP-I**

**27.01.2026**

**PRADHAN- UGC REGULATION**

The Government has assured that the new University Grants Commission (UGC) guidelines are to address caste-based discrimination on campuses and it will not be misused. Talking to media, Education Minister Dharmendra Pradhan today said that this is the responsibility of Centre, State governments and UGC, to ensure no misuse of the law in the name of discrimination. The Minister said that the matter is under the supervision of the Supreme Court and all actions will be carried out within the ambit of the Constitution.

**BYTE- DHARMENDRA PRADHAN**

**<https://x.com/ANI/status/2016082348807426135?s=20>**

Earlier in a regulation issued on 13th of this month, the UGC stated that higher education institutions are required to set up Equal Opportunity Centres, Equity Committees, grievance redressal systems and round the clock helplines to address caste based or any form of discrimination. According to the Government, these measures aim to create safer, more inclusive learning environments for all students and to strengthen anti-discrimination framework.

**<><><> VISHNU/ARZOO/1714 HRS**

**GAURAV:: MEENU EP-I 27-01-2026**

**BRAHMAPUTRA-BOAT CAPSIZE**

In Assam, seven passengers, mostly women and children, feared missing a overloaded country boat capsized in the Brahmaputra River. The boat was operating between Rahampur and Barhola Chenga in Assam's Barpeta district today. Rescue operations involving SDRF and fishermen are underway to trace and rescue the missing persons.

**<>Aminul Haque Jwadder/GUWAHATI/MAIL/1821 HRS.**